# అసమర్థుని అంతిమ యాత్ర

"టుబీ ఆర్ నాట్ టుబీ దటీజ్ ది క్వెశ్చన్!" హేమ్లెట్ అవస్థలో పడిపోయాడు రామచంద్ర.

అవును...తను ఎందుకు బతకాలి? తను లేకుండా, బతక్కుండా అడకత్తెరలో ఇరికించి హింసిస్తున్నారు తనభార్యా. మామా నూ. నిజానికి తన నలా అవస్థ పెట్టటంలో వాళ్లిద్దరికీ ఏదో ఆనందం ఉండి ఉండాలి. అందుకే తను ఎవ్వరికీ చెప్పకుండా రెండు మూడుసార్లు ఇంట్లోంచి పారిపోయినా కూడా—వాళ్ళు పోలీస్ రిపోర్టు లిచ్చి, నానా ప్రయత్నాలూ చేసి, ఆఖరికి ఏ మారుమూల గ్రామంలోనో–మారువేషంలో – ఎక్కడో తలదాచుకొని ఉన్న తనను ఆచోకీ తీసి, మళ్లీ తీసుకొచ్చి ఉంచుకున్నారు వాళ్ళ కొంపలో.

మరి పిల్లలో...? వాళ్ళకోసమైనా తను బతకాలిగా? అవును పాదస్పర్శనమూ 'నాన్నా, నాన్నా!' అంటూ వాళ్ళిద్దరూ తన మెడచుట్టూ చేతులు పెనవేసుకొని ఉంటున్నారు. ఈ ప్రపంచంలో తన నెవరైనా నిజంగా ప్రేమిస్తున్నారా అంటే, అది వాళ్ళిద్దరే అని చెప్పక తప్పదు. ఒకవేళ వాళ్ళది కూడా హృదయపూర్వకమైన ప్రేమ కాకపోవొచ్చేమో! ఇరవై నాలుగ్గంటలూ తను వాళ్ళను ఆడించుతూ, తన ఒడిలో నిద్రబుచ్చుతూండడంవల ఇప్పుడు ఇంత సన్నిహితంగా ఉంటున్నారేమో కాని, రేపు పెద్దయ్యాక వాళ్ళదృష్టిలో కూడా తను చులకన అయిపోవొచ్చు...ఏమో – ఎవరు చెప్పగలరు?

అయినా, తనకీ గ్రహచారం ఏమిటి?

"నా మానాన నన్నెక్కడో పడుండనీయకుండా నా కీ శిక్ష ఏమిటి? నా మీద మీ కెవ్వరికీ అనురాగం లేనా ప్రేమ లేనప్పుడు మళ్ళీ నన్నులాక్కొచ్చి ఈ ఇంట్లో పెట్టుకోవడంలో అర్థమేమిటో అంటా?" ఒకరోజు ఎలాగో గుండె దిటవు చేసుకొని, తనభార్యను అడిగేశాడు.

"మీ మీద మాకు ప్రేమ లేదన్నారు. మీ మాటను పోర్తిగా తీసేయడానికి వీల్లేదనుకోండి...కాని, పిల్లలు మీరంటే పడి చస్తారు. అందుకు కొంతంకూడా మీరే. నేను సినిమాలలో వేషాలు వేయడం మొదలుపెట్టినప్పట్నుంచీ వాళ్ళకు కాస్త దూరమయ్యానా? ఇంట్లోవుండే, వాళ్ళ ఆటాపాటా అంతా చూసుకుంటున్నది మీరేగా? అందుకే వాళ్ళ హృదయాల్లో మీరు గట్టిగా నాటుకుపోయారు. మొన్న మీరు మంగళగిరికి పారిపోయినప్పుడు లేబీ, బాబుగాడూ మమ్మల్ని ఎన్ని చెరువులనీళ్లు తాగించారని! అన్నం తినడం మానేశారు. కళ్లుమూసినా, తెరిచినా మీ రేకనిపించేవారు వాళ్ల కళ్లకు. 'నాన్న ఏరీ? నాన్నయేరీ?' అని ఒకటే కలవరింపులు. ఇక వాళ్లను సముదాయించే సరికి పైనించి కేశమ్మలు దిగివచ్చినంత పనయ్యేదంటే నమ్మండి. రాత్రిళ్ళు ఇద్దరూ నిద్రలోలేచి కూర్చొని, మీదగ్గరికి తీసుకెళ్ళమని ఒకటేగోల. చివరికి వాళ్ళిద్దరికీ జ్వరంకూడా వచ్చింది. అది మనోవ్యాధే... మళ్ళీ మిమ్మల్ని చూసేవరకు వాళ్ళ దేహ పరిస్థితి దాదాపు అలాగే ఉంటుందని డాక్టర్ గారు అవసే అన్నారుకూడా," అందతనిభార్య చంద్రమతి.

"అందుకని—వాళ్ళగోడు వదిలించుకోటానికని—నన్నో ఆటవస్తువు క్రింద ఉపయోగించుకుంటున్నారన్నమాట! హుఁ...బిడ్డలూ, ముటిగడ్డలూనూ," అని

## జి. ఏ. జి. కృష్ణ

పటపటా పళ్ళుకొరికాడు రామచంద్ర.

"మీ కెక్కడ తిండిలోటు చెప్పండి. మిమ్మల్నేమయినా సంపాయించి తీసుకువచ్చి పడేయమన్నానా? తిండీ, బట్టా మీవరకు తక్కువకాకుండా ఇస్తున్నానాయె. మీ సొదయుభయ్యలకు నెలకు అరవై రూపాయలవరకు లభిస్తోంది. పిల్లల్ని స్కూలు తీసుకెళ్ళడానికి మీకోసం చిన్న కారుకూడా కొన్నాను. మీకింకేం కావాలి చెప్పండి!"

"ఛీ! నేనూ ఒకమనిషే—నాదీ ఒక బతుకే...నా కన్నా వీధిలోవుండే ఊరకుక్క నయం. పేరుకుమాత్రమే మీరు నా భర్తను; మువ్వు పనిచేస్తున్న సినిమా కంపెనీవాళ్ళ దృష్టిలో నేనూ నేనొక చవట దద్దమ్మ, నాజమ్మను...అందుకు కారణం మువ్వేగా? వాళ్ల ఎదుట భర్తపట్ల ఎంత గౌరవాభిమానాలు చూపించాలో—ఎన్నడైనా చూపించిన పాపాన పోయావా? పైగా నా ఎదుటే ఆ ప్రొడ్యూసర్లతో పకపకలూ, వికవికలూనూ. నీకే సలహా కావలసినా, ఆ సెక్రటరీతోనే సంప్రదిస్తావు. వాడితోనే సినిమా కంపెనీలకు కారులో వెళ్ళుతుంటావు..."

"అవును...సలహా లివ్వడంలో అతడు అఖండుడు. నేడు నే నీ స్థితికి రావడానికి అతనుకూడా కాస్తో కూస్తో కారకుడంటే మీరు ఒప్పుకోరేమిటి?" అంటూ చంద్రమతి సెక్రటరీ గదికేసి వెళ్లింది.

ఆమె వెళ్లినవైపే చురచురా చూస్తూ నిల్చుండిపోయాడు రామచంద్రం.

ఇంతలో ఆరేళ్ళ బాబిగాడు చక్కగా ముస్తాబై వచ్చి "నాన్నా, ఇక్కడ వొంగు... గుర్రమెక్కుతా!" అన్నాడు.

"ఎక్కుతావుగా—ఎక్కకేం? ఇప్పట్నుంచే నువ్వుకూడా నామీద స్వారీ చేయడం నేర్చుకో!" అనేసి చివాలున పక్కగదిలోకి వెళ్ళిపోయాడు రామచంద్ర.

"భార్యకు,

ఇదే ఆఖరుసారి...నన్ను గురించి ఈ దఫా నువ్వూ, మీ నాన్న ఎంత ప్రయత్నించినా నిష్ప్రయోజనమే. నన్ను మళ్లీ చూడలేరు సరికదా—అనవా చూడడం అంటూ జరిగితే, నా శవాన్నే చూస్తారు. సెలవు...

ఇట్లు,
రామచంద్ర."

పై ఉత్తరాన్ని తండ్రి రాఘవయ్యకు అందించి, సోఫాలో కూలబడిపోయింది చంద్రమతి. రాఘవయ్య ఉత్తరాన్ని సాంతం చదివాక, "ఎక్కడికి పోతాడులే అమ్మాయ్! ఇది మనకు కొత్తా? రేపు సాయంత్రంలోగా అతన్ని తీసుకొచ్చి మనింటి ముంగిట నిలపనూ" అనేసి బయటకు వెళ్ళిపోయాడు.

* * *

"ఈ కింది ఫోటోలోఉన్న వ్యక్తి ఆచోకీ తెల్పినవారికి వెయ్యిన్నూటపదహార్లు బహుమానం.

81 సం॥ వయస్సు. చామనచాయ. 5 అడుగుల 8 అంగుళాల పొడవు. మంచి దృఢమైన శరీరం. మతి స్థిమితం లేక ఇల్లు విడిచి వెళ్లిపోయాడు. ఈ వ్యక్తి ఉనికి తెలిసినవారు వెంటనే ఈ క్రింది విలాసానికి టెలిగ్రామ్ ఇవ్వ ప్రార్థితులు..."

—అని తన ఫోటోక్రింద తన మామ రాఘవయ్య పేరూ, ఇంటి అడ్రసూ వున్న ఆ పత్రికలోని ప్రకటనను మరో మారు చదివి, నిట్టూరుస్తూ ఆ పాడుపడ సత్రం అరుగుమీద కూర్చున్నాడు రామచంద్ర.

ఇప్పుడతను మునుపటిరూపంలో లేడు. వకీలీ మీసాలూ, గడ్డాలూ అంటించు

ఉన్నాడు. నల్ల కళ్ళజోడొకటి పెట్టుకున్నాడు. గీరలషర్టూ, గూడకట్టుపంచ ధరించాడు. 'ఇలా మారురూపంలోవున్న నన్ను ఎవరు గుర్తుపట్టగలరు?' అనుకున్నాడు రామచంద్ర.

ఇంతలో చిటపట చినుకులతో వర్షం ప్రారంభమైంది. దూరంగా చీకట్లో ఎవరో ఒకతను ఏవో మూనిరాగాలు తీస్తూ, వర్షంలో తప్పతడిసి, మెల్లగా వస్తున్నాడు తనవైపు. అతను తూలుతూ రావడం, అస్పష్టంగా కనిపిస్తూన్న అతని చేతిలోని సీసా చూసి, అతనెవరో తాగుబోతై ఉండాలనుకున్నాడు రామచంద్ర. అది నిర్జనప్రదేశం. సమీపంగా చుట్టూ ఇళ్లుకూడా లేవెక్కడా. ఆ తాగుబోతు మైకంలో వొళ్ళు తెలీక తననేమైనా చెయ్యొచ్చు. అక్కడ్నించి పారిపోదామనుకుంటే, వర్షం నిమిష నిమిషానికీ ఎక్కువౌతోంది. ఏంచేయటానికీ తోచక దిగాలుగా ఆ తాగుబోతువైపే చూస్తూండిపోయాడు రామచంద్ర.

ఇంతలో ఆ తాగుబోతు మరింత సమీపంగావచ్చి, ఓ దీపస్తంభం పక్కన తల గోక్కుంటూ నిలుచున్నాడు.

రామచంద్ర తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. తను కలకంటున్నాడా, లేక ఎదురుగా అక్కడేదైనా పెద్ద నిలువుటద్దం ఉందా అనిపించింది. కళ్ళు నలుపుకొని, మళ్ళీ చూశాడు. సందేహం లేదు...ఆ మొహాన్ని దాదాపు ముప్ఫై ఏళ్ళుగా అద్దంలో చూస్తున్నాడు తను. ఇందాక ఓ అరగంటక్రితం కూడా—మీసాలూ, గడ్డం అంటించుకుంటున్నప్పుడు—ఓ పావుగంట సేపు అదే పనిగా చూశాడు అద్దంలో. ఆ తాగుబోతు అచ్చం తనలాగే ఉన్నాడు. అందులో—తను ఇప్పుడున్న రూపంలోనే మీసాలు, గడ్డాలతో ఉన్నాడు. తన వాటి మల్లేనే అవికూడా నకిలీవా లేక నిజమైనవా? తన కళ్ళే...తన చెవులే...అదే ముక్కు! తన పోలికే! ఒక్కముక్కలో చెప్పాలంటే తనూ, ఆ తాగుబోతూ బింబప్రతిబింబాలవలె ఉన్నారు. ఏమిటిది? మనిషిని పోలిన మనుషులు నూటికో—కోటికో ఎక్కడో ఉంటారని వినడమే కాని, మరీ ఇంత విచిత్రంగానా, అనుకున్నాడు రామచంద్ర. ఉన్న తేడా అల్లా ఉడుపుల్లోనే. తను గీరలషర్టు, గూడకట్టుపంచ ధరించి ఉన్నాడు. ఆ తాగుబోతు వొంటిమీద బాగా మలినమైన బుష్‌కోటు, పాంటూ ఉన్నాయి. అవి వానలో తప్పతడిసి ఉన్నాయి...రామచంద్ర రెప్ప లార్పకుండా ఆ తాగుబోతువైపే చూస్తూండిపోయాడు.

ఇంతలో ఆ తాగుబోతు తల పైకెత్తాడు. దీపస్తంభం కొసన వెలుగుతూన్న బల్బును చూశాడు. ఒకసారి పిచ్చిగా నవ్వాడు. హఠాత్తుగా తన చేతనున్న సీసాలోని ద్రవాన్నంతా ఒకే గుక్కన నోట్లో పోసు



# ★ అసమర్థుని అంతిమ యాత్ర ★

కాని, ఆ సీసాను విసిరి దూరంగా పారేశాడు. తర్వాత ఆ దీప స్తంభంమీదికి ఎక్క సాగాడు.


'ఏయ్, ఎక్కకు; పడిపోతావు!' అని రామచంద్ర హెచ్చరించాలనుకున్నాడే కాని, అతనికా ధైర్యం లేకపోయింది. గుడ్లప్పగించి అలాగే చూస్తూండిపోయాడు. ఆ తాగుబోతు స్తంభంమీదికి కొంతవరకు ఎక్కాక, ఒకసారి ఆగాడు. బల్బును అందుకోబోయాడు. అది అతనిచేతికి ఇంకా దూరంగా ఉంది. అందుచేత మళ్ళీ కొంచెం పైకి ఎక్కి, మళ్ళీ అందుకోబోయాడు. కాని, ఆ స్తంభంలో విద్యుచ్ఛక్తి లీకేజ్ ఉండడంవల్లో లేక ఆ కైపులో పట్టు తప్పాడో ఏమో కాని, అమాంతంగా ఒక్క గావుకేకపెట్టి, అక్కడినుంచి దభాలున నేల మీదికి వెల్లకిలా పడిపోయాడు. అంతే... చాచిన చేతులు చాచినట్లే, చాపిన కాళ్ళు చాపినట్లే నేలకు అంటుకుపోయాడు.

అతని తలవద్ద అయిన గాయం నుంచి స్రవించే రక్తం నేలమీద వున్న నీటిలో కలిసిపోవడం ఆ దీపం వెలుగులో స్పష్టంగా కనిపిస్తోంది రామచంద్రను.

రామచంద్రకు ఏం చేయడానికీ తోచడం లేదు. శరీరం ఎందుకో కంపించ నారంభించింది కూడా. వెళ్ళి, ఆ తాగుబోతును




"నీ పరీక్ష మార్కులు ఎన్నదగినంత ఎక్కువగా లేవు, కాంతా, కాని నీ బడి దుస్తులు, **టినోపాల్** వల్ల ఎల్లప్పుడూ మెరిసే తెల్లగా వుంటున్నవి గనుక, నీవు ప్యాస్ చేయ బడ్డావు."




"టినోపాల్" జె.ఆర్. గెయగి, ఎస్.ఎ., బాల్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

నిర్మించిన వారు : సుహృద్ గెయగి ప్రైవేట్ లిమిటెడ్, వాడి వాడి, బరోడా.

కోశ డిస్ట్రిబ్యూటర్లు : సుహృద్ గెయగి ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి.ఓ. బాక్సు నం 965 బొంబాయి.

కొద్దిగా టినోపాల్ తెల్ల బట్టలను అన్నిటికన్నా అతి తెల్లగా జేయును.

SISTA'S-SG-44-TEL

మోసుకొచ్చి ఆ ప్రేతం అరుగుమీద పడుకో బెట్టుదామా అనుకున్నాడు ముందు. కాని అతన్నలా మోసుకొస్తున్న సమయంలో — తన ఖర్మంచాలక — ఆ మార్గాన ఎవరైనా వస్తూ చూస్తే, తనకెక్కడ అనుమానిస్తారో అన్న భయం కూడా వేసింది. ఇలా ఓ ఐదు నిమిషాలపాటు పరిపరివిధాల ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కిపోయింది.

ఇంతలో వర్షం క్రమక్రమంగా తగ్గుముఖం పట్టింది. రామచంద్ర ఆయాసంతో కాళ్ళీడ్చుకుంటూ, ప్రయాసతో ఆ తాగుబోతు దగ్గరికి వెళ్ళి నిలుచున్నాడు. వీధి దీపం వెలుగులో అతని మొహాన్ని అలా దగ్గరించి మరింత స్పష్టంగా చూడగలిగాడు. ఎందుకో మళ్ళీ అనుమానం వేసి, అతని మొహానికున్న గడ్డాన్నిలాగి చూశాడు. అది మీసంతో సహా ఊడివచ్చేసింది. మరింత విస్తుపోయాడు రామచంద్ర. ఇతనుకూడా తనలాగే మారు వేషంలో ఉన్నాడా? ఎందుకు? అసలింతకీ ఎవరితను? ఎవరైతే తనకేం?...

ఉన్నట్టుండి ఆకాశంలో ఒక్క మెరుపు మెరిసింది. రామచంద్ర మస్తిష్కంలో మెరుపులా ఒక ఆలోచన మెరిసింది.

ఆ తాగుబోతు కుడిచేతి నాడిని పరిశీలించాడు. అది ఎప్పుడో ఆగిపోయి ఉంది. నిట్టూర్పు విడిచి. మెల్లగా ఆ శవం వొంటి మీదున్న బుష్‌కోట్‌ను విప్పాడు. దైవవశాత్తూ అవి వర్షంలో బాగా తడిసిపోయి ఉన్నాయే కాని, వాటికి ఎక్కడా రక్తపు మరకలు అంటలేదు. తర్వాత దుస్తులు విప్పి ఆ శవానికి తొడిగి, ఆ శవం దుస్తులు తను ధరించాడు.

అంత చలిలోను రామచంద్ర వొళ్ళంతా బాగా చెమటపట్టేసింది. అయినా సమయోచితంగా — తన బుర్ర ఎన్నడూ లేనంత అమోఘంగా వేసు పనిచేసినందుకు తనను తాను అభినందించుకోకుండా ఉండలేకపోయాడు.

రేపు ఈ శవం పోలీసుల కళ్ళబడుతుంది. దీనిని వాళ్ళు తన భార్యకు అప్పగిస్తారు. అప్పుడు తానే మరణించాడని తెలుసుకొని తన గురించి పోలీసులు కాని, తన భార్య కాని ఇక ప్రయత్నాలు చేయడం మానేస్తారు. అతితృప్తిగా శవానికి తొడిగిన తనచొక్కా జేబులోంచి మనీపర్సును బయటకు తీశాడు. అందులో పదిరూపాయల నోట్లు ఏడెనిమిది ఉన్నాయి. ఆ నోట్లను తను తొడుక్కున్న బుష్‌కోట్ జేబులో ఉంచుకొని, కాళీ పర్సును యథాప్రకారం శవానికున్న చొక్కా జేబులో ఉంచేశాడు. ఒకసారి తన ప్రతిరూపం — ఆ శవంకేసి చూశాడు. 'భలే! ఇతను సినిమానటి చంద్రకాంతి భర్త రామచంద్రమూర్తి అయిపోయాడు!' అనుకున్నాడు.

ఇంతలో దూరంగా ఎక్కడో కారు హారన్ వినిపించింది. ఆ కారు ఇటే వస్తుందనో! ఇక తను వెంటనే కాళ్ళకు బుద్ధి చెప్పకపోతే కొంప మునుగుతుంది, అనుకుంటూ అక్కడినుంచి వడివడిగా నడక సాగించాడు.

రైల్వేస్టేషన్ అక్కడికి కొద్దిదూరంలోనే ఉంది. పదకొండు గంటలకు ఒక పేసెంజర్ బయలుదేరుతుంది. దానిలో తనుకూర్చుంటే రేపు ఉదయం ఏ ఊళ్ళోనైనా దిగిపోవచ్చు. ఇన్నాళ్ళుగా తను ఏ కష్టాలోంచి విముక్తి పొందాలని తాపత్రయపడ్డాడో, ఏ స్వేచ్ఛ కోసం తహతహలాడిపోయాడో — అవి లభించినందుకు సంతోషంతో అతని హృదయం ఉరకలు వేయసాగింది.

తన భార్య ఆ శవాన్ని గుర్తుపట్టడానికి అక్కడికి పిలిపించబడుతుంది. తన దుస్తులను ఆ మనీపర్సును ఆనవాలు పడుతుంది. ఆ శవాన్ని చూశాక — నటి గనుక కాస్తయినా కళ్ళలో నీళ్లు తెప్పించుకొని నటించకుండా ఉండలేగ.... ఇక మర్నాటి సాయంత్రం వెలువడే పేపర్లలో అంతా తన చావుగురించే ఉంటుంది. 'ప్రమాదవశాత్తు సంభవించిన మరణం' అనో, లేక 'శవం జేబులో దొరికిన మనీపర్సు ఖాళీగా ఉండడం మూలంగా హత్య అని అనుమానింప బడుతోంది.' అనో మొత్తంమీద ఏదో ఒకవార్త ఉంటుంది... ఇలా ఆలోచిస్తూ, నడక వేగం హెచ్చించాడు.

పాంట్ ఎడమవైపు జేబులో ఉబ్బెత్తుగా ఏవో ఉన్నట్లు అనిపించి, ఆ జేబులోకి చేతిని పోనిచ్చాడు రామచంద్ర. ఏవో కాగితాల కట్టలలాంటివి చేతికి తగిలాయి. చివాలున ఆ కట్టలను బయటకు తీశాడు. క్షణకాలం అతనికళ్ళు చెదిరిపోయాయి. అవి వందరూపాయల నోట్లు! రెండు కట్టలు ఉన్నాయి! కనీసం నాలుగు వేల రూపాయలైనా అయివుంటాయి. తను కలకంటున్నాడా? కళ్ళు నులుపుకున్నాడు... కాదు గిల్లుకున్నాడు. సందేహనివృత్తి చేసుకున్నాడు... అటుపైన సంతోషంతో ఈల వేస్తూ, పెద్ద పెద్ద అంగలతో రైల్వేస్టేషన్ సమీపించబోయాడు.

చివాలున ఓ తలంపు కలిగి, రామచంద్ర ఆగాడు. ఆ శవం పేరు 'రామచంద్ర'గా మారినప్పుడు. మరి తన పేరుకూడా మారాలిగా. ఇటుపైన తను ఏ పేరుతో చెలామణి అవాలి? ఆ తాగుబోతు పేరు ఏమైఉంటుంది. ఆ తాగుబోతు ఎవరో తెలిపే ఆధారమేదైనా ఉంటుందేమోనని మళ్ళీ బుష్‌కోట్ జేబులు, పాంటు జేబులు హడావిడిగా వెతికాడు. పాంటు కుడిజేబులో ఓ మనీపర్సు చేతికి తగిలింది. దాన్ని బయటకు తీశాడు ఆదుర్దాగా. లోపల ఒక ఆంగ్లపత్రిక లోంచి చింపబడిన ఓ చిన్న ముక్క కనిపించింది. దాని మడత విప్పాడు. అది బొంబాయినుంచి వెలువడే పత్రికలోనిది. దానిపైగాభాన క్రితంరోజు తారీఖు ఉంది.

రామచంద్రకళ్ళెదుట ఒక అగ్నిపర్వతం బ్రద్దలయినట్టయింది. ఆ పేపర్ కటింగ్ మధ్యలో అచ్చం తనలాగే ఉన్న ఫోటో ఉంది. అది ఆ తాగుబోతుదే అయివుండాలని ఊహించటానికి అతనికి ఆట్టేసేపు పట్టలేదు.

ఫోటోకింద పెద్ద హెడ్డింగుతో ప్రచురింపబడిన వార్తను గబగబా చదవసాగాడు రామచంద్ర. అది ఆంగ్లంలో ఇలా ఉంది.

పరారీలో ఉన్న గజేందర్

"వరంగల్ జెయిల్ నుంచి మాసం క్రితం పారిపోయి వచ్చి, ఇంత కాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న గజేందర్ నాలుగురోజుల క్రితం బొంబాయి నగరం శివారులలో ఉన్న ఒక బాంకిలో పనిచేస్తున్న గుమాస్తాను పిస్టల్‌తో కాల్చి, ఎనిమిది వేల రూపాయల రొఖ్ఖంతో పారిపోయిన వైనం పాఠకులకు విదితమే. పోలీసువారు అతని ఆచోకీ తీయడానికి మద్రాసునించి పోలీసులను, పోలీసు కుక్కలను పిలిపించారు కూడా."

అంతే... ఆ తర్వాత ఏముందో చదవలేకపోయాడు రామచంద్ర. అతనికి తెలియకుండానే అతని చేతిలోంచి ఆ పేపర్ ముక్క గాలికి ఎగిరిపోయింది.

ఉన్నట్టుండి దూరంగా ఎక్కడో ఒక కుక్క మొరుగు వినిపించింది.

రామచంద్ర చెవుల్లో పిడుగులు పడ్డాయి. కళ్లు చీకట్లు కమ్మాయి. పాదాలకింద భూమి కంపించి పోయినట్లయింది. మరుక్షణంలోనే అమాంతంగా స్పృహ తప్పి, నిలుచున్న పళంగా నేలకు ఒరిగాడు. ★

శతమూలికాది లేహ్యము

5 భస్మములు 100 మూలికలు చేరినది. సెగ సవాయి మున్నగు సుఖవ్యాధులు, మేహ పొడ, మచ్చలు, పుండ్లు మాని రక్తం శుభ్రపరచి బలము నరముల పటుత్వం కల్గించును స్త్రీల ఋతుబాధలు అమిత నొప్పి నష్టసంతానము నివారించి సంతానం కల్గించును కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ భుజంగరావు వైద్యశాల

తాళ్ళరేవు - తూర్పుగోదావరి.

డిస్మెంసాల్

కుసుమ బహిష్టు నొప్పులకు

అద్భుతముగా పనిచేయును

— AGENTS

BROTHERS

NDRY